DAY — 03 SEAT NUMBER | | | | | | |

2025 | II | 13 | 1100 | **J-265** | (TEL)

TELUGU (10)

Time : 3 Hrs. (12 Pages) Max. Marks : 80

సూచనలు :

(1) సూచనానుసారంగా అవగాహన కృత్యాలు మరియు వ్యాకరణములలో ఆకృతులను గీయండి.

(2) ఆకృతులను కలము (Pen) తో గీయండి.

(3) లేఖన నైపుణ్యాలలోని కృత్యాలకు ఆకృతులు గీయవలసిన అవసరం లేదు.

(4) శుభ్రంగా చక్కని రాతతో లేఖన నియమాలననుసరించి జాగ్రత్తగా రాయండి.

విభాగం – I : గద్యభాగం
(అవగాహన మరియు స్వీయస్పందన)

1. (అ) కింది గద్యమును చదివి సూచనానుసారంగా రాయండి.

(1) కింది అల్లికను పూరించండి. **2**



వైజ్ఞానిక పరిశోధనలు, వాటిలో సాధించిన విజయాల కారణంగానే ఏ దేశానికైనా ప్రపంచవ్యాప్తంగా మంచి గుర్తింపు, గౌరవం చేకూరతాయి. అంతరిక్ష పరిశోధనల కోసం భారత ప్రభుత్వం 1969లో 'అంతరిక్ష పరిశోధనల ద్వారా దేశాభివృద్ధి' అనే నినాదంతో బెంగుళూరులో 'భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ' (ఇండియన్ స్పేస్ రిసెర్చ్ ఆర్గనైజేషన్–ISRO) ను నెలకొల్పింది. భారత్ కు తనదైన అంతరిక్ష విధానం అవసరమని తొలిసారిగా స్పష్టం చేసిన శాస్త్రవేత్త విక్రమ్ సారాభాయ్. ఈయన భారత అంతరిక్షరంగ పితామహునిగా ప్రసిద్ధి పొందారు.

ఇస్రో భారత ప్రధాని ఆధీనంలో ఉన్న అంతరిక్ష శాఖకు అనుబంధంగా ఉంటుంది. ఇస్రోకి అనుబంధంగా ఉన్న కేంద్రాలు, విభాగాలు దేశవ్యాప్తంగా ఉన్నాయి. వాటిలో 'విక్రమ్ సారాభాయ్ అంతరిక్ష కేంద్రం', తిరువనంతపురం, 'సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం', శ్రీహరికోట, 'ఇస్రో శాటిలైట్ సెంటర్', బెంగళూరు, 'ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ స్పేస్ సైన్స్ అండ్ టెక్నాలజీ', తిరువనంతపురం, 'ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రిమోట్ సెన్సింగ్', డెహ్రాడూన్ చాలా ప్రధానమైనవి.

భారతదేశంలో ఉపగ్రహాల ప్రయోగానికి అత్యంత అనువైన ప్రదేశం శ్రీహరికోట. ఇది ఆంధ్రప్రదేశ్ లోని నెల్లూరు జిల్లాలో సూళ్ళూరు పేట దగ్గర ఉంది. ఈ అంతరిక్ష కేంద్రాన్ని సతీశ్ ధావన్ పేరుమీదుగా 'సతీశ్ ధావన్ అంతరిక్ష కేంద్రం (షార్)' అని పిలుస్తారు. ఈ కేంద్రం ఆంధ్రప్రదేశ్ లో పులికాట్ సరస్సు – బంగాళాఖాతం నడుమ 175 కిలోమీటర్ల మేర విస్తరించి ఉంది. ఇది భూమధ్యరేఖకు చేరువగా ఉండటం వలన ఇక్కడనుండి ప్రయోగించిన రాకెట్ తక్కువ ఇంధనంతో భూమ్యాకర్షణ శక్తిని అధిగమించగలుగుతుంది.

(2) కింది ఖాళీలను సరైన పదాలతో పూరించండి. **2**

(i) బెంగళూరులో [ ] ను నెలకొల్పింది.

(ii) విక్రమ్ సారాభాయ్ భారత అంతరిక్షరంగ [ ] గా ప్రసిద్ధి పొందారు.

(iii) ఉపగ్రహాల ప్రయోగానికి అత్యంత [ ] శ్రీహరికోట.

(iv) రాకెట్ తక్కువ ఇంధనంతో [ ] అధిగమించగలుగుతుంది.

(3) **స్వీయస్పందన (8–10 వాక్యాలలో)** **3**

వైజ్ఞానిక పరిశోధనలు మానవ మనుగడకు ఎంత వరకు ఉపయోగకరమో మీ సొంతమాటల్లో రాయండి.

(ఆ) **కింది గద్యమును చదివి సూచనానుసారంగా రాయండి.**

(1) **జతపరచండి.** **2**

'క' వర్గము	'చ' వర్గము
(1) యమున	(అ) గోపాల్ వినాయక్ జోషి
(2) జననం	(ఆ) అమృతేశ్వర్ గంగాబాయి
(3) వివాహం	(ఇ) ఆనందీబాయి అసలు పేరు
(4) తల్లి	(ఈ) 1865 మార్చి 31
	(ఉ) 1878

ఆనందీబాయి అసలు పేరు యమున. నాటి బ్రిటిష్ ప్రెసిడెన్సీలో, నేటి మహారాష్ట్రలోని పూనాలో 1865 మార్చి 31వ తేదీన జన్మించింది. ఆమె తండ్రి గణపతిరావు, తల్లి అమృతేశ్వర్ గంగాబాయి. యమునకు తొమ్మిదేళ్ళ వయసులో 1874 మార్చి 31వ తేదీన గోపాల్ వినాయక్ జోషితో వివాహం జరిగింది.

గోపాల్ అభ్యుదయ భావాలు కలవాడు. అతని సాహచర్యంలో ఆనందీబాయి మరాఠీ, సంస్కృతం, ఆంగ్లంలో అపారమైన పాండిత్యం సంపాదించింది. వారి కుటుంబం కోల్హాపూర్ లో ఉండగా 1878 ప్రాంతంలో, ఆమెకు పదునాలుగేళ్ళ వయసులో పండంటి మగబిడ్డ పుట్టాడు. కానీ సరియైన వైద్య సహాయం అందక ఆ బాలుడు పురిటిలోనే చనిపోయాడు. కొడుకు మరణం ఆనందీబాయిని బాగా కృంగదీసింది. కానీ అది తాత్కాలికం మాత్రమే. కొద్దిరోజుల్లో తను చదివిన చదువు వల్ల, భర్త సాహచర్యంలో లభించిన ఆలోచనా జ్ఞానం వల్ల, ఆ దుఃఖం నుండి కోలుకుంది. ప్రజలకు సరియైన వైద్యసేవలు అందుబాటులో లేవన్న విషయం ఆమెను బాగా కలచి వేసింది. తనకు జరిగిన కడుపుకోత మరే తల్లికి జరగకూడదని అనుకుంది. వైద్య సహాయం అందక ఎవరూ చనిపోకూడదని భావించింది. ఆ రోజే తాను డాక్టరు చదవాలనే స్థిర నిశ్చయానికి వచ్చింది. వచ్చిందే తడవుగా భర్తకు తన ఆలోచన చెప్పింది.

గోపాల్ చాలా సంతోషించాడు. ఆ ఆలోచన కలిగినందుకే భార్యను అభినందించాడు. సమాజానికి మహిళా డాక్టర్ల ఆవశ్యకత చాలా ఉందని, ఆనందీబాయి సంకల్పం ఆమెలాంటి ఎంతోమంది మహిళలకు మార్గదర్శకం కాగలదని ప్రోత్సహించాడు. వెంటనే అందుకు తగిన ప్రయత్నాలు కూడా మొదలు పెట్టాడు. తన భార్య ఆనందీబాయి వైద్యవిద్య అభ్యసించడానికి, తనకు ఏదైనా ఉద్యోగం కల్పించడానికి సహాయం చేయమని కోరుతూ, అమెరికాలోని ఒక ప్రసిద్ధ మిషనరీకి గోపాల్ ఉత్తరం వ్రాశాడు. కానీ కొన్ని కారణాల వలన అతని అభ్యర్థన అంగీకరింపబడలేదు. దాంతో ఆనందీబాయి డాక్టర్ కోర్స్ చదువు అటకెక్కింది.

2) కింది వాక్యాల తప్పొప్పులను గుర్తించి రాయండి. **2**

(i) ఆమె తండ్రి రఘుపతిరావు. ( )

(ii) ఆమెకు పన్నెండేళ్ళ వయసులో పండంటి మగబిడ్డ పుట్టాడు. ( )

(iii) ఆ ఆలోచన కలిగినందుకే భార్యను అభినందించాడు. ( )

(iv) అమెరికాలోని ఒక ప్రసిద్ధ మిషనరీకి గోపాల్ ఉత్తరం వ్రాశాడు. ( )

3) స్వీయస్పందన (8–10 వాక్యములలో) **3**

ఆనందీబాయి సంకల్పబలం ఎంత గొప్పదో వివరించండి.

(ఇ) కింది వానిలో ఏదేని ఒక దానికి లఘుటీక రాయండి. (10–12 వాక్యములలో) **4**

(1) వలలో చిక్కుకున్న పిల్లితో ఎలుక సంభాషణ.

(2) వికాస్ కు అమ్మానాన్నలపై కోపం వచ్చుటకు కారణము.

విభాగం – II : పద్యభాగం

2. (అ) కింది గేయములను చదివి సూచనానుసారంగా రాయండి.

(1) కింది వాక్యములను సరైన వరుసక్రమంలో అమర్చి రాయండి. **2**

(i) వానవాసనబట్టి తూనీగ గుంపులవె

(ii) కళ్ళుచీకటి కమ్ము–మెరుపు దివిటీలతో

(iii) వానరాకడ తెలిసి చీమ సంతతులన్ని

(iv) రకరకపు విన్యాసములు సలుప సాగంగ

(i) మదపుటేన్గుల బోలు–మబ్బు సైన్యాలతో
కళ్ళుచీకటి కమ్ము–మెరుపు దివిటీలతో
దిశలు బ్రద్దలుచేయు–ఉరుము భేరీలతో

కదనాని కన్నటుల కదలిందీ!
దివినుండి భువి కేగుదెంచిందీ!

(ii) వానరాకడ తెలిసి చీమ సంతతులన్ని
పుట్టలన్నియు వీడి పుట్టలుగ, పుట్టలుగ
మిట్టలకు గుట్టలకు బారులుగా సాగంగ

వానవాసనబట్టి తూనీగ గుంపులవె
రెక్కలను విప్పుకొని చక్కదనములు మీర
రకరకపు విన్యాసములు సలుప సాగంగ

కులుకుతూ పలుకుతూ వచ్చిందీ!
దివినుండి భువి కేగుదెంచిందీ!

(ఆ) (i) **ఇచ్చిన మొదటి గేయములోని కవితా సౌందర్యమును వర్ణించి రాయండి.** **3**

.....

.....

(ii) **ఇచ్చిన రెండవ గేయములోని కవితా సౌందర్యమును వర్ణించి రాయండి.** **3**

.....

.....

(ఇ) **రసాస్వాదన**

(i) **కింది పద్యమును చదివి మీరు పొందిన రసాస్వాదనను రాయండి.** **4**

అనిన భరతుండు లేచి కృతాంజలి యయి
కరుణచూడుము! నీ కయి కదలివచ్చె
నీ యయోధ్య సర్వంబును, నిట్లె మఱల
రాజు లేకుండఁ దిరిగిపో రాదయోధ్య.

(ii) **కింది పద్యమును చదివి మీరు పొందిన రసాస్వాదనను రాయండి.** 4

భరతుఁడు, స్వామి! నే నెఱుఁగఁబాప, మయోధ్యకువచ్చు దాఁక నీ
జరిగిన దెల్లనుం జరుగుచాయయె నాకు నెఱుంగరా దహో!
గురువులు నన్ను రమ్మనిరి కూరిమిమీఱఁగ నిన్ను ధారణీ
వరునిఁ గనంగవచ్చితిని వచ్చినదాఁక నెఱుంగ నేమియున్.

విభాగం – III: సాహితీ ప్రక్రియలు

3. (అ) (i) **సరైన సమాధానాన్ని ఎన్నుకొని రాయండి.** 1

హంపీ బజారు వీటికి ప్రసిద్ధి. [ ]
(కూరగాయలు, వస్త్రాలు, రత్నాలరాసులు)

(ii) **కింది వాక్యములోని తప్పొప్పుని గుర్తించి రాయండి.** 1

దేవతల యొక్క రాజు శివుడు. [ ]

(iii) **స్పష్టీకరించండి.** 2

గోపయ్య ఊరి వాళ్ళను స్వర్గానికి చేర్చలేక పోవటానికి కారణం.

(ఆ) **కింది గద్యమును చదివి సూచనానుసారంగా రాయండి.**

(1) **కింది వాక్యాలను ఎవరు, ఎవరితో పలికిరో రాయండి.** 2

(i) ఆర్యులారా! ఈ తీరుమానము మిక్కిలి ఉపయోగకరమైనది.

[ ] → [ ]

(ii) పిల్లి మూతి యెదుటకు వెళ్ళి గంట కట్టితినా నన్నప్పుడు యది మ్రింగివేయును.

[ ] → [ ]

ఏకగ్రీవముగా యీ తీర్మానము జరిగినదని అగ్రాసనాధిపతిగారు నిర్ణయించి, రెండవ తీరుమానమును సభవారి యెదట ప్రవేశ పెట్టవలసినదని పొడుగు యెలుకగారిని పిలిచెను. అప్పుడు పొడుగెలకగారు లేచి రెండవ తీర్మానము నీ క్రింది విధముగా జదివిరి. 'మార్జాలము మనమీదికి వచ్చునపుడు ఆనవాలు తెలియుటకై దాని మెడలో కంచుగంట నొకటి కట్టవలయు' నని యీ తీరుమానము.

'ఆర్యులారా! ఈ తీరుమానము మిక్కిలి యుపయోగకరమైనది. పిల్లుల మెడలలో గంటలు కట్టిన పక్షమున ఆ గంటలు చప్పుడు కాగానే మన మందరము పారిపోవచ్చును. లేదా నాలుగు మూలలు కాచి మనము దానిపైబడి దానిని చంపవచ్చును. అందుచేత దీనివంటి తీర్మానమింకొకటి లేదు. దీనిని మీరంద రంగీకరింపవలయును.' ఆయన యుపన్యాసము ముగిసిన తరువాత సన్నయెలుక యొకటి లేచి దానిని బలపరచెను. అగ్రాసనాధిపతిగారు లేచి యా తీర్మానమందరి కిష్టమో లేదో తెలుసుకొనిరి. అందరు తమకిష్టమని యైక్య కంఠ్యముగా జెప్పిరి. అప్పుడగ్రాసనాధిపతి గారు లేచి పిల్లుల మెడలలో గంటలు కట్టుటకై యొక సబుకమిటీ యుండవలెనని నిశ్చయించి, యా కమిటీలో బొండెలుకను, సన్నయెలుకను, పొడుగెలుకను, పొట్టెలుకను, ఒక పందికొక్కును నభికులుగా వేసిరి.

బొండు: (తనలో) పిల్లి మూతి యెదుటకు వెళ్ళి గంట కట్టితినా నన్నప్పుడు యది మ్రింగివేయును. (ప్రకాశముగా) అయ్యా! నే నీ కమిటీలో నుండుటకు వీలు లేదు. నాకు వ్యవహారములు చాల నున్నవి.

సన్నయెలుక (తనలో) బ్రతికియుంటె బలుసాకయిన తినవచ్చును. (ప్రకాశముగా) కమిటీ నాకెందుకు? నే నూరికి వెళ్ళవలసిన పని యున్నది. ఇందులో నుండుటకు వీలులేదు.

పొడుగెలుక: నా శరీరములో జబ్బుగా నున్నది. నే నిందులో నుండజాలను.

పొట్టి: మా ముసలమ్మ సెలవు లేనిదే నే నేపని చేయజాలను. ఆమె నడిగి వచ్చిన తర్వాత యేసంగతి జెప్పెదను.

(2) కింది వాక్యములలో తప్పొప్పులను గుర్తించి రాయండి. **2**

(i) అప్పుడు పొడుగెలకగారు లేచి రెండవ తీర్మానమునీ క్రింది విధముగా జదివిరి. ( )

(ii) రెండు మూలలు కాచి మనము దానిపైబడి దానిని చంపవచ్చును. ( )

(iii) నా శరీరములో జబ్బుగా నున్నది. ( )

(iv) బ్రతికుయుంటె వేపాకయిన తినవచ్చును. ( )

(ఇ) కింది వానిలో ఒక దానికి లఘుటీక రాయండి. (10–12 వాక్యములలో) **4**

(1) పిల్లిని తమ శత్రువుగా బొండెలుక పేర్కొన్న విధము.

(2) హజార రామాలయ పరిసర ప్రాంతాలు.

విభాగం – IV : భాషావగాహన

4. (అ) (i) **కింది పదాలను సొంతవాక్యాలలో ఉపయోగించి రాయండి.** **2**

(1) అధిగమించుట : .....

(2) పరిష్కార మార్గం : .....

(ii) **కింది వాక్యాలలో రెండింటికి సామాన్య/సంశ్లిష్ట/సంయుక్తములలో ఏ రకమునకు చెందినవో గుర్తించి రాయండి.** **2**

(1) నేను ఇంట్లోనే చదువుకుంటాను.

(2) తాబేలు మిత్రమా! ఈ కొలను క్రమక్రమంగా ఎండిపోతున్నది.

(3) ఊర్లో బస్సు దిగి రెండడుగులు ముందుకు వేశాను.

(iii) **కింది వాక్యాలలో గుర్తింపబడిన రెండు పదాలు ఏ వాక్యాంగాలకు చెందినవో రాయండి. (కర్త, కర్మ, క్రియ)** **2**

(1) నేను నీకు అండగా ఉంటాను.

(2) దూరదర్శి ఆరోజే మరో చెరువులోకి వెళ్ళిపోయింది.

(3) స్థానం వారు శ్రీకృష్ణతులాభారం నాటకాన్ని ప్రదర్శిస్తున్నారు.

(ఆ) (i) **కింది వాక్యములో గుర్తింపబడిన రెండు పదాలు ఏ భాషాభాగములకు చెందినవో రాయండి.** **2**

(1) వేదుల వారికి పిల్లలు అల్లరి చేయడం నచ్చలేదు.



(2) నిరంతర వైద్య పర్యవేక్షణలో ఆమె త్వరగా కోలుకుంది.



(3) అతడు తెల్లమొహం వేశాడు.



(ii) **కింది వాక్యాలలో గుర్తింపబడిన రెండు ప్రత్యయాలు ఏ విభక్తులకు చెందినవో రాయండి.** **2**

(1) నువ్వే వాడిని అహర్నిశలు కనిపెట్టుకొని ఉండాలి.



(2) చాలా రోజులకు అమ్మా నాన్నను చూడాలనిపించింది.



(3) దీని భయం వలన బయటకు రావాలంటే కష్టమయింది.



(iii) **కింది వాటిలో రెండింటికి సంధి కార్యములు రాయండి.** **2**

	పదము	విడదీయుట	సంధి నామం
(1)	కావాలంటే	.....+.....	.....
(2)	.....	వార్షిక + ఉత్సవం	.....
(3)	మర్యాదిస్తోంటే	.....+.....	.....

(iv) **కింది వాటిలో <u>రెండింటికి</u> సమాస కార్యములు రాయండి.** **2**

	పదము	విగ్రహవాక్యము	సమాస నామం
(1)	తల్లిదండ్రులు	.....	.....
(2)	.....	పెద్దదైన పీట	.....
(3)	జనాదరణ	.....	.....

(ఇ) **కింది పద్యపాదము నందలి అలంకారాన్ని గుర్తించి రాయండి.** **2**

చీకటికి చురకపెడుతుందిలే చిన్న మిణుగురు పురుగు
మొండివానను ఆపుతుందిలే రెండు మూరల గొడుగు

↓

(లేదా)

'స్వభావోక్తి' అలంకార లక్షణాలు రాయండి.

విభాగం – V : లేఖన నైపుణ్యాలు

5. **కింది వాటిలో ఏ <u>మూడింటికైనను</u> సమాధానములు రాయండి.** **18**

(1) **కింది గద్యమును చదివి <u>ఆరు</u> ప్రశ్నలు తయారు చేయండి.**

ఉపాధ్యాయుడి విజయం లేదా అపజయం ఈ బంధం నిర్ణయిస్తుంది. మన వద్దకు చదువుకోటానికి వచ్చిన పిల్లలు మనమాటను వేదంగా తీసుకుంటారు. కాబట్టి వారి బాగోగులను చూసుకోవలసిన బాధ్యత ఉంది. ఇంటి దగ్గర పోషించే పాత్ర వేరు, పాఠశాలలో పోషించే పాత్ర వేరు. ఇంటి దగ్గర కోపతాపాలు పాఠశాలల్లో పిల్లలమీద చూపకూడదు. పాఠశాలలో ఎమోషన్స్ ఇంట్లో చూపకూడదు. ఈకాలంలో కొందరు పిల్లలు మరీ సున్నితంగా పెరుగుతున్నారు. తల్లిదండ్రులు వారిని తిట్టకుండా, కొట్టకుండా కనీసం మందలించకుండా పెంచటంతో పాఠశాలలో ఉపాధ్యాయుడు చిన్నమాట అంటే భరించలేక పోతున్నారు.

పిల్లల్ని ఏమీ అనకుండా, తప్పు చేసినా కనీసం మందలించకూడదని అంటే ఎలా? ఇలాంటి పిల్లలు అఘాయిత్యం చేస్తే, ప్రజలు మరోమాట ఆలోచించకుండా ఉపాధ్యాయులమీద తిరగబడుతున్నారు. ఇది చాలా బాధాకరమైన విషయం.

ఈవిధంగా చేసే టీచర్లు చాలా తక్కువే ఉండవచ్చు. కానీ ప్రజలు ఈ వార్తలను చదివి మొత్తం టీచర్లందరికీ వర్తింపచేస్తున్నారు. కాబట్టి సోదర సోదరీమణులారా! నాదో చిన్న విన్నపం. మనమంతా మనుషులమే. అందరికీ ఉన్నట్లే మనకూ ఎమోషన్స్ ఉన్నాయి. వాటిని సమూలంగా అంతమొందించటం అసాధ్యం. కానీ వీలైనంతవరకు ఎమోషనల్ ఇంటెలిజన్స్ ఉండటం మంచిది.

ప్రశ్నలు :

1) .....
2) .....
3) .....
4) .....
5) .....
6) .....

(2) కింది అంశాల ఆధారంగా సామెతను ఉదాహరణపూర్వకంగా వివరించండి.

"నిదానమే ప్రధానం"

- ★ ఇచ్చిన సామెత ఏ విషయాన్ని తెలియజేస్తుంది?
- ★ సామెతలో దాగిన విశేషార్థం.
- ★ సందర్భం – సామెతను ఏయే సందర్భాలలో ఉపయోగిస్తారు?
- ★ ముగింపు.

(3) ఒక సంగీత కార్యక్రమాన్ని రేడియో జాకీ ఎలా నిర్వహించాలో రాయండి.

(4) ఈ-మెయిల్ ఐడి (ID) ని ఎలా తయారు చేస్తారో కింది అంశాల ఆధారంగా రాయండి.



◆◆◆